Vol. VII

No. 2

13th July, 1987.

(Monday)

22 Ashadh, 1909 S.E.

# THE ANDHRA PRADESH
# Legislative Assembly Debates
## OFFICIAL REPORT

CONTENTS


| | PAGES |
|---|---|
| Oral Answers to Questions | |
| Condolence Motions : | .. 39 |
| re: Demise of Sri N. M. Nizam Vali, former Member of Andhra Pradesh Legislative Assembly | ... 64 |
| re: Demise of Sri Janke Rami Reddy, former Member of Andhra Pradesh Legislative Assembly | .. 64 |
| re: Demise of Sri P. Parthasarathy, former Member of Andhra Pradesh Legislative Assembly | .. 64 |
| Papers laid on the Table | .. 65 |
| Paper Placed on the Table | .. 65 |
| Announcements : | |
| re: Leader of Janatha Party Legislature Party | .. 66 |
| re: Arrest of Sri P. Janardhana Reddy, M.L.A. | ... 66 |
| re: Pannel of Chairmen : | .. 66 |


PRINTED BY THE DIRECTOR OF PRINTING, GOVERNMENT OF ANDHRA PRADESH
AT LEGISLATIVE ASSEMBLY PRESS, PUBLIC GARDENS, HYDERABAD
1988

# THE
# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY
## PRINCIPAL OFFICERS

| | |
|---|---|
| Speaker : | Sri G. Narayana Rao. |
| Deputy Speaker : | .. Sri A. V. Suryanarayana Raju. |
| Pannel of Chairmen : | .. Sri M. Rajaiah. |
| | .. Sri P. Chandra Sekhar. |
| | .. Smt. A. Bhanumathi. |
| | .. Smt. Y. Sita Devi. |
| | .. Sri Azmera Govind Naik |
| | .. Sri Md. Jani. |
| Secretary : | .. Sri E. Sadasiva Reddy. |
| Joint Secretaries : | .. Sri A.V.G. Krishna Murthy. |
| | .. Sri C. Venkatesan. |
| Deputy Secretary : | .. Sri N. Pattabhi Rama Rao. |
| Assistant Secretaries : | .. Sri P. Satyanarayana Sastry. |
| | .. Sri P.V.K.L.N.V. Raghava Sarma. |
| | .. Sri K. R. Gopal. |
| | .. Sri T. Muralidhara Rao. |
| | .. Sri V. V. Bhaskara Rao. |
| | .. Sri S. Suryanarayana Murthy. |
| | .. Sri B. K. Rama Rao. |
| | .. Smt. S.G. Sumitra Bai. |
| | .. Sri A. Iswara Sastry. |
| Chief Reporter : | .. Smt. M. V. S. Jayalakshmi. |

THE

# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES

## OFFICIAL REPORT

---

Second Day of the Eighth Session of the
Andhra Pradesh Legislative Assembly

---

## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

Monday, the 13th July, 1987

The House met at Half-past Eight of the Clock

(Sri M. Rajaiah in the Chair)

### Oral Answers to Questions

#### Electronic Industries

1—

*5732-Q -Sri Ch. Ramachandra Rao (Tallarevu) :—Will the Chief Minister be pleased to state :

(a) whether it is a fact that Andhra Pradesh Electronic Corporation has failed to establish Electronic Industries in the State when compared to Kerala, Uttar Pradesh etc.; and

(b) whether the Andhra Pradesh Electronic Corporation has obtained any letter of intent or technical know-how from other Countries during 1985-86 ?

ముఖ్యమంత్రి (శ్రీ యన్. టి. రామారావు):— (ఎ) లేదండీ.

(బి) ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రానిక్స్ అభివృద్ధి సంస్థకు 1985–1986 లో 7 అనుమతి పత్రాలు, 5 విదేశీ సహకార ప్రతిపాదనలు అందాయి. అవి వివిధ దశలలో అమలులో ఉన్నాయి.

డా. ఎమ్.వి. మైసూరారెడ్డి (కమలాపురం) :—రాయలసీమ అభివృద్ధి నా ధ్యేయమని ముఖ్యమంత్రి చెపుతూ ఉంటారు. ఈ కార్పొరేషనుకు టి.వి. ట్యూబ్‌లకు లెటర్ ఆఫ్ ఇంటెంట్ వచ్చింది. అది తిరుపతిలో పెడతారా ? ఈ సంస్థలో తాతారావుగారు, సంజీవరెడ్డిగారు, వరులుగారు—ఒకే కులానికి

---

*An Asterisk before the name indicates confirmation by the members.

చెందిన వారు ఉన్నారు-అందువల్ల ఇతర కులాలవారు ఈ సంస్థ ద్వారా అభివృద్ధి కాని విషయం వాస్తవమా ? పే ఫోన్స్, కార్డులెస్ టెలిఫోన్స్ అప్లికెంట్ కాని ఒక వ్యక్తికి రూల్స్‌కు విరుద్ధంగా ఇచ్చిన మాట వాస్తవమా ? ఆయన ముఖ్యమంత్రికి సమీప బంధువు అయినందువల్ల ఇచ్చారా ?

శ్రీ ఎన్.టి. రామారావు :—ఫిలిప్స్ కంపెనీకి ఈ కలర్ టి.వి. ట్యూబ్స్ ఇచ్చినందున వారికి అనువైన స్థలం చూసుకోమని చెప్పడం జరిగింది. ఈ ఎలక్ట్రానిక్ సంస్థ కోసం కొన్ని భూములు తిరుపతిలో (రాయలసీమలో ఉంది), వరంగలు (తెలంగాణాలో ఉంది), హైదరాబాదు (తెలంగాణాలో ఉంది), గన్నవరం (ఆంధ్ర ప్రాంతంలో ఉంది)-వనరులు కేటాయించడం జరిగింది. వారికి నీరు, విద్యుచ్ఛక్తి కావాలి. ఎక్కువ నీరు కావాలి. ఎక్కడైతే నీరు లభ్యం అవుతుందో అక్కడ చూసుకోమని చెప్పడం జరిగింది. నూట ముఫయ్ కోట్ల రూపాయలతో స్థాపించే సంస్థ కాబట్టి వారి అభిప్రాయం ప్రకారం ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుంది గానీ ఫలానా చోట పెట్టాలని చెప్పడం జరగలేదు. సభ్యులు ఒక కులం అని ప్రస్తావించారు-బహుశా కమ్మ వారిని వారి మనసులో ఉండి ఉంటుంది. ఇలా అనడం కేవలం దురదృష్టకరమైన విషయం. సమాజం పుట్టినప్పటినుంచీ కులాలు ఉన్నాయి. తెలుగుదేశం ప్రభుత్వం వచ్చిన తరువాత కులాలు రాలేదు. వివిధ వర్గాల వారు కులాల వారు సమాజంలో జీవిస్తూనే ఉన్నారు. అందరూ సమాజ అభివృద్ధి కృషిలో పాల్గొంటూనే ఉన్నారు. అందరూ అన్ని పోర్టుఫోలియోలలో ఉంటూనే ఉన్నారు. అందరికి ప్రాతినిధ్యం లభిస్తూనే ఉంది. వారికి లభిస్తున్న ప్రాతినిధ్యమే ఇది నిరూపిస్తుంది. కుల విభేధాలు మనకు ఉండకూడదు అనుకుంటూనే ఒక కులం విషయంలో భేధభావం చూపించడం మంచిది కాదు. ఈ ప్రజాస్వామ్య వ్యవస్థలో ఇలా కుల ప్రాతిపదిక మీద మాట్లాడటం సమాజపరమైన సంక్షేమం కాదు. తాతారావుగారిని తెలుగు దేశం ప్రభుత్వం ఏర్పాటు చేయలేదు. సంజీవరెడ్డిగారు — ఐ.ఏ.ఎస్. ఆఫీసర్ - తెలుగు దేశం ప్రభుత్వం ఆయనను రికమండ్ చేయలేదు-అంతకు ముందు ప్రభుత్వంలో వచ్చారు-మాజీ రాష్ట్రపతి సంజీవరెడ్డిగారికి సెక్రటరీగా వారు ఉన్నారు. అటువంటి వ్యక్తిని మేము ఏదో తెచ్చి పెట్టాము అనడం సరైనది కాదు. శ్రీ వరులు గారి విషయంలో జాతీయపరమైన నిపుణుడుగా గుర్తించిన తరువాత ఇక్కడికి రండి అన్నాము. ఏదో ఇక్కడికి తీసుకువచ్చి అధ్యక్ష పదవి కట్టబెట్ట లేదు. కుల ప్రాతిపదిక మీద ప్రభుత్వం సాగుతున్నదని గానీ, ఒక కులానికి ప్రోత్సాహం లభిస్తున్నదని గానీ అనుకోకూడదు. తెలుగు దేశం మంచి విధానాలు సృష్టించి, ఆదర్శప్రాయమైన, న్యాయమైన విధానాలు అమలు జరపడానికి వచ్చింది. తిరుపతి విషయం ప్రస్తావించారు. తిరుపతి ఎలక్ట్రానిక్స్ డెవలప్ కావలసిన ఒక ముఖ్యమైన ప్రదేశంగా ప్రభుత్వం గుర్తించవచ్చు గానీ అక్కడ ఆ కంపెనీవారికి సదుపాయాలు ఉండాలి. ఫిలిప్స్ కంపెనీ వారు అక్కడ మాకు అనుకూలంగా ఉందంటే, నేను ఎంతో అభినందిస్తాను.

డా. ఎమ్.వి. మైసూరారెడ్డి :—పే ఫోన్స్, కార్డులెస్ టెలిఫోన్స్ విషయం అడిగాను. ఆయన అప్లికెంటు కాకపోయినా, ముఖ్యమంత్రి బంధువని ఇచ్చారా ?

Mr. Speaker :—I am not allowing. Chordless telephone is not a State subject. It is a Central subject. If anybody wants......

Sri N. Indrasena Reddy (Malakpet): —It is a State subject. Advertisement is given by the State Government.

(Interruptions)

Mr, Speaker :—Is it allotment or manufacture?

Dr. M. V. Mysoorareddy :— Allotment for manufacture? ముఖ్య మంత్రిగారి మూడవ అల్లుడికి రూల్స్‌కు విరుద్ధంగా ఇచ్చారు.

శ్రీ ఎన్.టి. రామారావు :—ఒక కుటుంబం ఉంటుంది—అందులో ఒకరు రాజకీయంగా పనిచేస్తుంటే అందులో ఇంకొక ఆయనకు భవిష్యత్తు ఉండదా—ఆయన ఏ పనీ చేసుకోకూడదా? — నేను రాజకీయవేత్తను గాను-రాజకీయాల్లోకి ఎందుకు వచ్చానో తెలియదు—ఇక నా కుటుంబంలో ఎవరూ ఏమీ చేయకూడదా? ఒక రూపాయి జీతం తీసుకుని నేను ముఖ్య మంత్రిగా ఉంటే-నా కుటుంబంలో వరూ జాతికి ద్రోహం చేయకూడదు, మంచి పని చేయకూడదు అని అనడం కేవలం దురుద్దేశంతో కూడిన విషయం. దీని విషయంలో నేను ఏకీభవించడం లేదు. బంధువు అయినా ఆయన తనకున్న మేధాశక్తి ఉపయోగించుకోడం, పనిచేసుకోడం తప్పు కాదు. ఏ బంధువును ప్రోత్సహించడం నా విషయంలో జరగదు అని మనవి చేస్తున్నాను.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి (గద్వాల) :—మేధాశక్తి అని వారిని అనుకుంటే అనుకోనివ్వండి-ప్రశ్న ఏమంటే....

శ్రీ ఎన్.టి. రామారావు :—మెరిట్ మీద ఇచ్చారు అని అన్నాను.

శ్రీ డి. కె. సమరసింహారెడ్డి :—లైసెన్స్ కోసం అప్లయ్ చేయకుండానే, వారికి ఏమీ అర్హత లేకుండానే ఏవిధంగా ఇచ్చారు? అనేది ప్రశ్న — What are the guideliness followed by them ?

శ్రీ ఎన్. టి. రామారావు:—ఈ విషయంలో పబ్లిక్ ఎడ్వర్‌టైజ్‌మెంట్ చేయడం జరిగింది. మెరిట్స్ ప్రకారం ఇవ్వడం జరిగింది.

8-40 a. m. శ్రీ ఎం. బాగారెడ్డి (జహీరాబాద్) :—అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు మెరిట్ మీద యిచ్చినారని, ఎలాట్ చేసినారని చెప్పినారు. మాకు యెవరికీ అభ్యంతరం లేదు. కాని ఆ అప్లికెంట్స్ యెవరు, యెంతమంది అప్లయి చేసినారు? వారికి వర్తించే గైడ్‌లెన్స్‌లో యేమి ఉంది? అది సభ ముందు పెడితే సందేహాలు పోతాయి. అది చెప్పాలి.

శ్రీ ఎన్.టి. రామారావు :—అధ్యక్షా, అది వేరే ప్రశ్న. వేరే ప్రశ్న వేస్తే సమాధానం చెప్పడానికి అభ్యంతరం లేదు.

Sri M. Baga Reddy:—We do not agree.

(Interruptions)

Sri D. K. Samarasimha Reddy:—Sir, when a witness is in the dock and when we put him a question, can he say you put a different question? It is a relevant question and he has to answer that question. The question is very specific. How many applications have come and what are the guidelines followed? If he is not able to answer, let the question be postponed. Let the file be placed before you enable the opposition leaders to peruse it.

Sri N. T. Rama Rao :—It was decided by a Board of Six Directors. We have not interfered in that matter. He was one of the applicants. So, he might have been given. I am not responsible.

Mr. Speaker :—Are there the names of applicants and the guideliness ? గైడ్ లైన్స్ యేమి ఉన్నాయో అవి యివ్వండి?

శ్రీ ఎన్. టి. రామారావు :—నేను తమ ద్వారా యిప్పిస్తాము.

(Interruptions)

Sri D. K. Samarasimha Reddy:—Let the file be placed before you. This is the practice in the House.

Mr. Speaker :—I will see that the information is placed in the House. The Hon'ble Chief Minister assured that he is going to place the information before the House. There ends the matter.

శ్రీ ఎం. బాగారెడ్డి:—అది యెప్పుడు పెడతారు.

Mr. Speaker:—Immediately.

Sri N. T. Rama Rao:— I am asking the Department to provide you the details immediately.

(Interruptions)

Mr. Speaker :—I am here to see that. I have assured that it will be placed immediately—within a week or ten days.

Sri D. K. Samarasimha Reddy:—You prescribe a specific time

Mr. Speaker:—With in a week.

## Allotment of land to O. N. G.C.

2—

*3865-Q.—Sarvasri Ch. Rajeswara Rao (Sircilla) and V. Narayana Rao (Sirpur) :—Will the Chief Minister be pleased to state:

(a) whether the ONGC has requested the Government for allotment of 100 acres of land at Rajahmundry for constructing the office and staff quarters;

(b) if so, the action taken thereon; and

(c) the reasons for the delay in locating the Regional Office of the ONGC in the State?

ముఖ్యమంత్రి (శ్రీ ఎన్. టి. రామారావు) :—(ఎ) రాజమండ్రి వద్ద 64.81 ఎకరాలు, 108.65 ఎకరాల విస్తీర్ణంగల రెండు స్థలాలను సేకరించవలసిందని చమురు సహజవాయువుల కమీషను కోరింది.

(బి) ఆ కమీషను కోరిన భూమి సేకరించేందుకు భూసేకరణ ప్రొసీడింగులు ప్రారంభించడం జరిగింది. అయితే, కొంతమంది కోర్టుకు వెళ్లి స్టే ఉత్తరువులు పొందినందువల్ల ఆ ప్రొసీడింగులను నిలిపి వేయవలసి వచ్చింది.

(సి) కృష్ణా-గోదావరి బేసిన్ కోసం చమురు సహజవాయువుల కమీషను కార్యాలయాన్ని రాజమండ్రిలో ఏర్పాటు చేయడం జరిగింది. దీనిని ప్రాజెక్టు ఆఫీసు అని పిలుస్తారు. రాష్ట్రంలో తమ ప్రాంతీయ కార్యాలయాన్ని ఏర్పాటు చేసే విషయంలో ఓ. యన్. జి. సి. వారు ఇంకా ఒక నిర్ణయం తీసుకోవలసిఉంది.

దీని విషయంలో నేను స్వయంగా ఆధిపత్యం వహిస్తున్నటువంటి గౌరవనీయులైన శివశంకర్ గారితో మాట్లాడినాను. వారు కూడా ఒకసారి చూస్తానని నాతో అన్నారు. కాని యింతవరకు ఆ కార్యక్రమం జరగలేదు. వారు యింకా అనువైన సమాధానం యిస్తారని, ప్రాంతీయ కార్యాలయం కాకినాడలో పెట్టడానికి అనుమతి వస్తుందనే ఆశతో ప్రభుత్వం ఎదురు చూస్తోంది. తర్వాత దాని విషయంలో యూనియన్ ప్రభుత్వాన్ని కోరడం కూడా జరిగిందని తమ ద్వారా మనవిచేస్తున్నాను.

శ్రీ సి హెచ్. రాజేశ్వరరావు :—భూసేకరణ కార్యక్రమం ప్రారంభించినామని చెప్పినారు. అది యెప్పుడు ప్రారంభించినారు? ఎంత కాలం అయింది? హైకోర్టు స్టేను వెకేట్ చేయడానికి ప్రభుత్వం తీసుకున్న చర్యలు యేమిటి?

శ్రీ ఎన్. టి. రామారావు :— రేపు 18వ తారీఖున ప్రధానకార్యదర్శి ప్రిన్సిపల్ సెక్రటరీగారు రాజమండ్రి ప్రత్యేకంగా ప్రభుత్వపరంగా పెడుతున్నారు. ఈ ప్రొసీడింగ్స్ సాధ్యమైనంత తొందరలో ముగించడానికి దాని విషయంలో నిర్ణయం తీసుకుంటే కార్యాలయం రావాలి. ఆ పని ప్రారంభించినప్పుడు మనము దేనికి అయినా, అడగడానికి, సమాధానం చెప్ప

డానికి, పని చేయడానికి వీలు అవుతుందనే భావంతో కృషి చేయడం జరుగుతోందని నేను స్వయంగా మనవిచేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ :—ల్యాండ్ ఎక్విజిషన్ గురించి చెప్పండి ?

శ్రీ ఎన్. టి. రామారావు :—ప్రాజక్టు ల్యాండ్ ఎక్వైర్ చేయడం 64.81 ఎకరములు, తర్వాత సుమారు 108.65 ఎకరములు కూడా ఒక్కొక్క బ్లాకులో వారు కోరిన మీదట ఆ భూమిని సేకరించడం కొరకు నోటీసులు యివ్వడం జరిగింది కాని కోర్టు వారు స్టే యిచ్చినారు కాబట్టి అది ఆగింది. ఆ స్టేను తక్షణం వెకేట్ చేయించ లేకపోతే దానికి ఆల్టర్ నేట్ వ్‌గా వేరే భూమి యెక్కడయినా వీలు అయి ఉంటే అది కూడా యేర్పాటు చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని తమ ద్వారా మనవిచేస్తున్నాను.

శ్రీ కూడిపూడి ప్రభాకరరావు (అమలాపురం) :—అధ్యక్షా, యిప్పుడు నర్సాపురం, రాజోలులో గ్యాస్ పుష్కలంగా లభ్యం అవుతున్న దృష్ట్యా వెస్ట్ గోదావరిలో కొంత పైపులైన్ కూడా వేసి గ్యాస్ ప్రొవైడ్ చేయడానికి అప్పుడే కార్యక్రమం ప్రారంభించినారని తెలిసింది. అట్లాగే కాకినాడలో నాగార్జున, గోదావరి ఫెర్టిలైజర్స్ ఫ్యాక్టరీస్ మేజర్ బెనిఫిసరీస్ కాబట్టి కాకినాడకు ఆ లైను వేయించడానికి వెంటనే ప్రయత్నం చేస్తారా ?

శ్రీ ఎన్. టి. రామారావు :—అధ్యక్షా, యిప్పుడక్కడ నఫ్తా మీద బేస్ అయి ఎరువులు కర్మాగారాలు ఉన్నాయి. ఎప్పుడయినా సరే దానిని గ్యాస్‌తో నడిపించే అవసరం ఉంది. అందువల్ల నప్తాకు బదులుగా గ్యాస్‌ను ఉపయోగించే విషయం కూడా పూర్తి ప్రయత్నం చేయడం జరుగుతుంది. ఇప్పుడు రైలు మార్గం నిర్మాణం చేపట్టడం, దాని విషయంలో ప్రభుత్వం వెంటనే చర్య తీసుకోవడం జరుగుతోందని మనవిచేస్తున్నాను. The pipeline is being laid there. We are very much interested.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి (నక్రికల్):—కోర్టు స్టే ఇచ్చి యెంత కాలం అయింది ? ఆ స్టేను వేకేట్ చేయడానికి ప్రభుత్వం యే ప్రయత్నం చేస్తున్నది ? రెండవది ఆ భూమికి యేమైనా ఆటంకం వస్తే మరొక భూమిని చూడాలి. ఎందుచేతనంటే ఆ యేరియాలో పెద్ద ఎత్తున యీ గ్యాస్ కాని పెట్రోలియం కాని లభ్యం అవుతుంది కనుక ఆ ఆఫీసు అక్కడ ఉండడం వల్లనే అది అందుబాటులో ఉంటుంది. కనుక ప్రభుత్వం దానిని చొరవలో త్వరలో యేర్పాటు చేస్తుందా?

శ్రీ ఎన్. టి. రామారావు :—అధ్యక్షా, భూసేకరణ 4-2-1980 న మొదలు పెట్టింది. హైకోర్టు స్టే జూలై, ఆగస్టు 1980 లో యివ్వబడింది. గౌరవ సభ్యులు రెడ్డిగారి అభిప్రాయంతో పూర్తిగా ఏకీభవిస్తున్నాను.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :—7 సంవత్సరముల నుంచి స్టే ఇట్లాగే ఉంది కదా ? దానిని తొలగించడానికి ఏమి చేసినారు ?

శ్రీ ఎన్. టి. రామారావు :—కార్యదర్శి గారిని నేను పంపిస్తున్నానని కూడా తెలియజేస్తున్నాను. తగు చర్య పూర్తిగా తీసుకోబడుతుంది.

శ్రీమతి వై. సీతాదేవి (ముదినేపల్లి) :—అధ్యక్షా, నా నియోజకవర్గంలో ఇట్లాగే ఆయిల్ పడడం జరిగింది. దీనికి 200 ఎకరములకు ఎక్విజిషన్‌కు ప్రపోజల్ ఓ.యన్.జి.సి, వారు పెట్టినారని తెలుస్తోంది. కాని వెరిఫికేషన్‌కు అడిగితే కలక్టరుగారు రాలేదని చెబుతున్నారు. ఇంకొక ప్రశ్న ఏమిటంటే వారు రైతాంగానికి ఏ విధంగా కాంపెన్‌జేషన్ పే చేస్తున్నారనేది వివరంగా యీ సభ ద్వారా తెలియపరచాలి.

శ్రీ ఎన్. టి. రామారావు :—భూమిని స్వాధీనం చేసుకొనే విషయం ఉంది. దానిని యే విధంగా స్వాధీనం చేసుకోవాలో ఆ చట్టానికి లోబడి స్వాధీనం చేసుకుంటారు. దీనికి పరిహారం కూడా యిస్తారు. కనుక ప్రత్యేకంగా ఒక భూమికి ఒక చట్టం, ఇంకొక భూమికి యింకొక చట్టం అంటూ ఉండదు. ఆ రూల్సు యెట్లా ఉంటే అట్లా చేస్తారు.

శ్రీ సిహెచ్. విఠల్ రెడ్డి (నరసాపూర్) :- ఓ.యన్.జి.సి. వారు ల్యాండ్ కావాలని కోరినారు. ల్యాండ్ ఎక్విజిషన్ 1980 లో ప్రారంభించినట్లు ముఖ్య మంత్రి గారు చెప్పినారు. 1981 లో హైకోర్టు స్టే వచ్చిందని చెప్పినారు. ఈ గ్యాస్ యిచ్చే ఈ బృహత్తర కార్యక్రమానికి ఇంత జాప్యం ఎందుకు జరుగుతోంది? దీనికి ఎమర్జన్సీ క్లాజు పెట్టి వెంటనే ఆ భూమిని లాక్కొనేది ప్రభుత్వం చేపడుతుందా ?

శ్రీ ఎన్. టి. రామారావు :— ఎమర్జన్సీ అనే సందర్భం ఉన్నది లేనిది ఆలోచిస్తాను. గౌరవ సభ్యులు సూచనలను ఆలోచిస్తాను. అడ్డులు వస్తున్నాయి. న్యాయబద్ధంగా కూడా వాటిని అధిగమించడానికి లేదు కూడాను. దాని కోసము ఎదురు చూడవలసిందే. దీని మీద చర్యలు తీసుకుంటాము. 1981 సంవత్సరములో స్టే వచ్చింది. 8-50 a. m.

శ్రీ జి. బుచ్చయ్యచౌదరి (రాజమండ్రి):— ఓ. యన్ జి. సి. ప్రాంతీయ కార్యాలయం గురించి లాండు ఎక్విజషను, కాంపెన్‌సేషను పే చేయడం విషయంలోను. సబ్ కలెక్టరు చేపట్టడం జరిగింది. ఈ లాండు ఎక్విజషను విషయంలోను, కాంపెన్‌సేషను పేమెంటు విషయంలోను 89 కేసులు హైకోర్టులో పెండింగులో ఉన్నాయి. దీని విషయంలో సరియైన చర్యలు రెవిన్యూ సిబ్బంది తీసుకోవడం లేదు. ఆఖరికి లాండు ఎక్విజిషను విషయంలో కూడా రెవిన్యూ సిబ్బంది కొల్యూడ్ అయినందువలన ఈ స్టేలు వస్తున్నవి. సెక్రటరీగారు ఎట్లాగు వెళ్లుతున్నారు కాబట్టి సబ్ కలెక్టరు గారి కార్యాలయములో జరిగే వ్యవహారములు గురించి విచారణ చేయడానికి పరిశీలిస్తారా ?

శ్రీ యన్. టి. రామారావు :— యిటువంటి విషయంలో ప్రత్యేకమైన కేసులు ఉంటే గౌరవ సభ్యులు వివరంగా యివ్వాలని కోరుతున్నాను. దీని విషయంలో పరిశీలించడమే కాదు. చర్యలు తీసుకుంటాము. యిందులో ప్రభుత్వ జాప్యము లేదు. దీని విషయంలో కోర్టు తీర్పుకోసము ఎదురుచూడడము జరుగుతున్నదే తప్ప మరొక సందర్భముకాదని మనవి చేస్తున్నాను.

శ్రీ డి. కె. సమరసింహారెడ్డి: —భూమి సేకరణ విషయంలో యిబ్బందులు వస్తున్నాయి. స్టేలు అడ్డు వస్తున్నాయి. కాబట్టి స్టేలు తొలగించడానికి .... Is the stay pertaining to the payment of compensation or for taking possession of the land? If it is for taking possession, there cannot be a stay pending for seven years? If it is for payment of compensation, it can be delayed. If it is for taking possession, why can't they issue a new notification dispensing with the 5-A enquiry and take possession?

Mr. Speaker :—Even for payment of compensation, there cannot be stay because they can only enhance. As it is now, why stay is there nobody knows. The Chief Minister has assured that the stay is going to be vacated at the earliest point of time.

(Sri D. K. Samarasimha Reddy rose to speak.)

The main question is not with regard to stay. I have allowed enough questions on that.

Accounts of A. P. State Life Insurance Department

3—

*5840–Q.–Sarvasri P. Venkatapathi (Sattenapalli,) J. Venkaiah (Allur), P. Ramaiah (Nidumolu) and N. Raghava Reddy :—Will the Minister for Finance be pleased to state :

(a) whether it is a fact that the Auditor–General of India have not approved the accounts of the A. P. State Life Insurance Department for the years 1979–80 to 1983–84 and if so, the reasons therefore ;

(b) the quantum of bonus declared to the police of holders during the said years, and

(c) the number of policy holders as on date ?

ఆర్థిక శాఖా మాత్యులు, (శ్రీ పి. మహేంద్ర నాథ్) :— (ఎ) లేదండి.

(బి) రూ. 7,67,33,524.

(సి) 31-3-1986 తేదీ నాటికి 2,39,430 మంది ఉన్నారు.

శ్రీ పి. వెంకటపతి:— భారత అడిటరు జనరల్ లెక్కలు ఆమోదించలేదంటే వాస్తవం కాదన్నారు. ఆమోదించిన మాట వాస్తవమేనా ?

శ్రీ పి. మహేంద్రనాథ్:-ఆమోదించారు కాబట్టే వాస్తవం కాదన్నాను.

శ్రీ యన్. రాఘవరెడ్డి:— ప్రశ్న వేసిన తరువాత వారు ఆమోదించారు, యిందుకు ఆలస్యము ఎందుకు జరిగింది అని అడుగుతున్నాను.

శ్రీ పి. మహేంద్రనాథ్:— డిపార్టుమెంటు వరంగా ఆలస్యము ఏది కూడా ఉండదు. ప్రోఫారమా ఎక్కౌంట్స్ తయారు చేసిన వాటిని ఒక పద్ధతి ప్రకారం మెయిన్‌టెయిన్ చేసిన తరువాత చూస్తాను. ప్రోఫరమా ఎక్కౌంట్స్ చూడ డములో ఎక్కౌంటెంటు జనరల్ వలన కొంత తాత్సార్యము జరిగినది.

శ్రీ యన్. రాఘవరెడ్డి:— 1980 ఎక్కౌంట్స్ 1985 సంవత్సరములో అడిట్ జరిగింది. అయిదు సంవత్సరములు డిలే ఎందుకు జరిగిందనేది ప్రశ్న.

శ్రీ పి. మహేంద్రనాథ్:—డిపార్టుమెంటు వారు 1979-80 ఎక్కౌంట్స్‌కు సంబంధించి 2-7-85న ఆడిటరు జనరల్‌కు సమర్పించారు. వారు వాటికి 4-9-1985 న ఆమోదం తెలిపినారు. 1980-81 సంవత్సరము ఎక్కౌంట్స్ 25-11-1985 న సమర్పించగా ఆడిటరు జనరల్ 13-12-1985 న ఆమోదం తెల్పారు. 1981-82 సంవత్సరం లెక్కలు 11-4-1986 న సమర్పించగా 2-7-1986న ఆమోదం తెల్పారు. 1982-83 సంవత్సరం లెక్కలు 11-9-86న దాఖలు చేయగా 30-10-86న ఆమోదించడం జరిగింది. 1983-84 సంవత్సరము లెక్కలు 17-3-86 న సమర్పించగా 15-4-86 న ఆమోదించడం జరిగింది. **There is no abnormal delay.**

Collection of Mineral Cess from Cement Factories

4—

*4918—Q.—Sarvasri S. Chandramouli (Chirala); V. Chander Rao (Kodad) and K. Adenna (Santhanuthalapadu) :— Will the Minister for Panchayat Raj be pleased to state :

(a) whether it is a fact that mineral cess is being collected from the Cement factories ; and

(b) whether any amount is being utilised for repairs of roads in that area; and also details thereof ?

పంచాయతీ రాజ్ శాఖా మాత్యులు (శ్రీ కె. రామచంద్ర రావు) :— (ఎ) అవునండి.

(బి) మినరలు సెస్సును 30-6-1983 తేదీ పంచాయతీ రాజ్ (పంచాయతీలు-III) శాఖ ఎం.ఎస్. నెం. 384 జి. ఓ. లో జారీ చేసిన మార్గ దర్శక సూత్రాల ప్రకారంగా వినియోగించడం జరుగుతున్నది. ఈ క్రింది మొత్తాలు రోడ్డు మరమ్మత్తుల పనుల క్రింద జిల్లా పేరుకెదురుగా పేర్కొనిన విధంగా ఖర్చు చేయడమయినది.

| | | | |
|---|---|---|---|
| 1. | కరీంనగర్ | పాలకుర్తి తక్కెళ్ళపల్లి గ్రామాలలో రోడ్ల మరమ్మత్తులు | రూ. 10,10,000.00 |
| 2. | కర్నూలు | కందికాయిపల్లి రామతీర్థం రోడ్డు సిమెంటు నగర్ గుత్తి వెంకటేశ్వర్లు కల్లం సమీపంలో సిమెంటు కాంక్రీట్ వేసే నిమిత్తం | రూ. 2,10,000.00 |

| | | | |
|---|---|---|---|
| | | (ii) కందికాయపల్లి రామతీర్థం రోడ్డు సిమెంటు నగర్ పై ఆముదాల వరదన్న ఇంటి సమీపంలో సిమెంటు కాంక్రీట్ చేసే నిమిత్తం | రూ. 1,00,000.00 |
| 3. | నల్గొండ | పెద్దవీడు, రావిపహాడు, ఇరికిగూడ, వడ్డెపల్లి దోమచర్ల గ్రామాలలోని రోడ్ల మరమ్మత్తులు చేపట్టడానికి | రూ. 3,79,0_6.50 |
| 4. | కృష్ణా | వేదాద్రి గ్రామ పంచాయతీలోని మెనర్సు విజయ కృష్ణా సిమెంటు ఫ్యాక్టరీకి వెళ్ళే రోడ్డుకు మరమ్మత్తులు చేపట్టడానికి | రూ. 13,960 00 |
| 5. | గుంటూరు | గనులపాడులోని రోడ్డు మరమ్మత్తులు | రూ. 10,000.00 |
| 6. | కడప | కలమల్ల నుండి పోట్లదుర్తి రోడ్డును రూ. 1.00 లక్ష వ్యయంతో అభివృద్ధి పరచడం | రూ. 2,00,000.00 |
| | | 2. చిమలకూరు నుండి ఉప్పలూరు రోడ్డుకు రూ. 1.00 లక్ష వ్యయంతో | |

డా. యస్. చంద్రమౌళి:—సిమెంటుఫ్యాక్టరీ సెస్సు వసూలు చేసిన దాంట్లో ఏ ప్రాంతాలైతే ఉన్నాయో ఆ ప్రాంతాలను మెరుగుపరిచేందుకు సౌకర్యాలు కల్పించడానికి ఆ సెస్సు వినియోగించడానికి బదులు రోడ్సు, స్కూల్సు, ఇ. యస్. ఐ హాస్పిటల్స్ నిర్మాణము చేయడానికి ఉపయోగించకుండా గ్రామ పంచాయతులకు, పంచాయతీ సమితులకు, జిల్లా పరిషత్తులకు యిచ్చి వేసి జనరల్ ఫండ్సుకు కలిపివేస్తున్నట్లు తెలుస్తున్నది. అట్లా కాకుండా వాటిని సపరేట్ ఎకౌంట్స్‌గా మెయిన్‌టెయిన్ చేస్తూ స్కూల్సు బిల్డింగ్సు గురించి, రోడ్సు నిర్మాణము గురించి, ఇ. యస్. ఐ. హాస్పిటల్స్ నిర్మాణము గురించి ఉపయోగిస్తే ఆ ప్రాంతాలు బాగుపడుతాయి.

శ్రీ కె. రామచంద్రారావు :— మినరల్ సెస్సు విషయంలో ఆంధ్ర ఏరియాలో 37 పైసలు రాయల్టీ వసూలు చేయడం జరుగుతున్నది. తెలంగాణా ఏరియాలో 25 పైసలు రాయల్టీ వసూలు చేయడం జరుగుతున్నది. ఆంధ్ర ఏరియాలో వసూలు చేస్తున్న సెస్సులో 15 పైసలు గ్రామ పంచాయితీలకు, 12 పైసలు పంచాయితీ సమితులకు, 10 పైసలు జిల్లా పరిషత్తులకు యివ్వడం జరుగుతున్నది. అట్లాగే తెలంగాణా ఏరియాలో 12 పైసలు గ్రామ పంచాయితీలకు, 8 పైసలు పంచాయతీ సమితులకు, 5 పైసలు జిల్లా పరిషత్తులకు యివ్వడం జరుగుతున్నది. వాటి గురించి వివిధ కార్యక్రమాల కోసము ఏవిధంగా ఉపయోగించాలనేది గైడ్‌లైన్సు యివ్వడం జరిగింది. దాని ద్వారా గ్రామ

పంచాయతీలలోను, పంచాయతీ సమితులలోను, జిల్లా పరిషత్తులలోను ఏ ఏ పనులు చేక్ అప్ చేయాలో ఎనెక్జరు 1 మరియు 2 లో వివరంగా యివ్వడం జరిగింది. యితర కార్యక్రమాలు గురించి ఆదేశాలు ఉన్నాయి.

శ్రీ వి. చందర్‌రావు :—ఫ్యాక్టరీలు ఉన్న చోట సెస్సు వసూలు చేస్తున్నారు. ఆ ఫ్యాక్టరీలు ఉన్నచోట వసూలు చస్తున్నటువంటి సెస్సు ఖర్చు పెడితే ఆ ప్రాంతాలు బాగుపడతాయి. ఫ్యాక్టరీలు ఉన్న చోట ఉన్నటువంటి రోడ్సు పరిస్థితులు చాలా అధ్వాన్నంగా ఉన్నాయి. మా ఏరియాలో ఇ.యస్.ఐ. హాస్పిటల్ నిర్మాణం గురించి రిప్రజెంటేషను యివ్వడం జరిగింది. దీని కొరకు ప్రతిపాదన ఏది లేదని తెలిసినది. ఎక్కడైతే మినరల్ సెస్సు వసూలు చేస్తారో అక్కడ ఎక్కువ ఖర్చు పెట్టాలని కోరుతున్నాను.

శ్రీ కె. రామచంద్రరావు :—ప్రస్తుతం సెసు పైన చెప్పిన విధంగా అమలులో ఉంది. గౌరవ సభ్యులు సూచనలు పరిశీలించిన తరువాత మినరల్ సెస్సు విషయంలో ప్రభుత్వంద్వారా సూచనలు యివ్వడం జరుగుతుంది.

శ్రీ ఎం. మల్లేష్ (మైదారం) :—కొంత మంది సిమెంటు ఫ్యాక్టరీ 9–00-a.m
యజమానులు మినరల్ సెస్సును ఎగ్గొట్టుతున్న విషయం ప్రభుత్వ దృష్టికి వచ్చిందా? గ్రామ పంచాయితీలకు, పంచాయతీ సమితులకు, జిలా పరిషతులకు ఇచ్చే షేర్ కాకుండా, ప్రధానంగా ఎక్కడయితే సిమెంటు ఫ్యాక్టరీలున్నాయో, ఆ ఫ్యాక్టరీల సరసన వున్న భూములకు వాతావరణ కాలుష్యము ఏర్పడడంవల్ల, పంటలు పండక రైతులు నష్టపోయారు. ఫ్యాక్టరీ యాజమానులనుండి నష్టపరిహారం ఇంతవరకు రాలేదు. నష్టపడిన రైతులనుండి నష్టపరిహారం కొరకు పెట్టుకొన్న దరఖాస్తుల విషయాలు ప్రభుత్వ దృష్టికి వచ్చాయా?

శ్రీ కె. రామచంద్రరావు :—మినరల్ సెస్సును వసూలు చేసే బాధ్యత మైనింగ్ డిపార్టుమెంటుది. వాళ్ళు మాకు అపోర్షన్‌మెంట్ చేస్తున్నారు. ఏమైనా బకాయిలు ఎక్కడయినా వుంటే, ఆ డిపార్టుమెంటుకు సూచన చేయడం జరుగుతుంది. తద్వారా బకాయిలు రాబట్టడానికి తగిన ప్రయత్నము చేస్తాము. కాలుష్య నివారణకు సంబంధించి ఈ ప్రశ్నకు సంబంధములేదు. అయినా గౌరవ సభ్యుల సూచనను, దృష్టిలో పెట్టుకొని, దాని విషయంలో చర్యలు తీసుకోడానికి ప్రభుత్వం ప్రయత్నము చేస్తుంది.

శ్రీ ఎ. ధర్మారావు (దుగ్గిరాల) :—గుంటూరు జిల్లాలో జిల్లా ప్రజా పరిషత్తుకు ఎలాట్ అయిన మినరల్ సెస్సు, ఆ జిల్లా పరిధిలో వున్న కార్యక్రమాలకు ఉపయోగించకుండా, పిడుగురాళ్ళలో వున్న ఒక కాలేజికి ఉపయోగించమని ఉత్తరువులు యిచ్చిన మాట వాస్తవమేనా? జిల్లా పరిషత్తుకు ఇతర కార్యక్రమాలకు వుపయోగించమని ఆ విధంగా ఉత్తరువులు యివ్వడానికి ప్రభుత్వానికి అధికారం వుందా? ఆ విధంగా డైరెక్ట్ చేయడం న్యాయమా? అలా ఎందుకు చేశారు?

శ్రీ కె. రామచంద్రరావు :— జిల్లా ప్రజాపరిషత్తులకు యిచ్చిన డబ్బులో స్టాండింగ్ కమిటీలు మంజూరు చేసుకొనే అధికారం అక్కడే వుంటుంది. ప్రత్యేకంగా, గౌరవ సభ్యులు అడిగిన ప్రశ్న చూస్తే, అది ప్రభుత్వానికి రెఫరయి శాంక్షన్ చేయడం జరిగిందా అనేది—దానికి సమాధానము ప్రస్తుతం చెప్పలేను. వారే కోరి వుంటే తప్ప, ప్రభుత్వము జోక్యము కలుగజేసుకొని శాంక్షన్ చేసే ప్రశ్న రానేరాదు.

శ్రీ ఎ. ధర్మారావు :— ప్రభుత్వమే డైరెక్షన్ యిచ్చి, ఆ ఫండ్సును డైవర్ట్ చేశారు. ప్రభుత్వము అలాంటి ఉత్తరువులు చేయడం సమంజసమేనా ?

శ్రీ కె. రామచంద్రరావు :—ఆ వివరాలు ఇస్తే, పరిశీలన చేసి, సమాధానము అందజేస్తాను.

శ్రీ డి. శ్రీపాదరావు (మంథని) :— దానిలో, కరీంనగర్ జిల్లాలో వున్న సిమెంటు ఫ్యాక్టరీ నుండి వసూలయిన సెస్సు నుండి 10 లక్షల రూపాయలు ఖర్చు చేసినట్లు చెప్పారు. మినరల్ సెస్సు అని, మినరల్ టాక్స్ అని రెండు వేరువేరుగా వున్నాయి. దేని క్రింద ఎంతెంత అపోర్షన్‌మెంట్ మీకు మైనింగ్ డిపార్టుమెంటు ఇస్తుందో వేరు వేరుగా చెప్పగలరా ? మినరల్ సెస్సు క్రింద వసూలయిన డబ్బులో ఇంతకు ముందు గ్రామ పంచాయితీలు ఎక్కడ వుంటే అక్కడ ఎక్కువగా ఖర్చు చేసేవారు. అయితే దాన్ని రివర్సులో జిల్లా ప్రజా పరిషత్తులకు ఎక్కువగా, గ్రామ పంచాయితీలకు తక్కువ యిచ్చిన లేటెస్టు అమెండ్‌మెంట్స్ వున్నాయి, ఆ విధంగా యివ్వకుండా, ఏ ప్రాంతములో అయితే మినరల్ సెస్సు, మినరల్ టాక్స్ వసూలు అవుతుందో, ఆ ప్రాంతములో ఉపయోగించడం లేదు. కనుక ఆ ప్రాంతములోనే ఖర్చు చేసేటట్లు చూస్తారా?

శ్రీ కె. రామచంద్రరావు :— మినరల్ సెస్సును మైనింగ్ డిపార్టుమెంటు వసూలు చేసి, పంచాయితీరాజ్‌కు ఎపోర్షన్ చేస్తుంది. దానిలో 1983లో వచ్చిన జి.ఓ. ప్రకారం వసూలయిన డబ్బును తెలంగాణాలో వివిధ వర్గాల క్రింద విభజించి, అమలు చేస్తున్నాము, ఇది ఇంతకు ముందే చెప్పాను. కరీంనగర్ జిల్లాలో ఖర్చు అయిన 10 లక్షల విషయం అన్నది—సిమెంటు సెస్సులో వచ్చిన డబ్బు ఖర్చు చేశాము. మొత్తం సంబంధించిన డి.సి.బి బ్యాలెన్సు కూడా వుంది. 1985–86కు సంబంధించి, కరీంనగర్ జిల్లాలో మినరల్ సెస్సు క్రింద 84.38 లక్షల రూపాయలు వసూలు చేశాము. ఈ పది లక్షల రూపాయలు ఏదయితే చెప్పానో, అది–రోడ్లకు సంబంధించి ఎంత ఖర్చు చేశారని అడిగారు కాబట్టి చెప్పాను. కోల్ బెల్టు ఎక్కడయితే వుందో అక్కడ సెస్సు చక్కగా వస్తుందని చెప్పి, ఆ వుద్దేశముతోనే 1983లో ఒక జి.ఓ. ను ఇష్యూ చేస్తూ, అందులో స్పష్టంగా వివిధ కార్యక్రమాలకు చేయాలనే వుద్దేశముతో పర్సెంటేజిని రివైజ్ చేశాము. గ్రామ పంచాయితీలకు 12 శాతం, పంచాయితీ సమితులకు 28 శాతం, జిల్లా పరిషత్తులకు 60 శాతం చేశాము అందువల్ల జిల్లా పరిషత్తులకు ఎక్కువ డబ్బు వుండి, వివిధ అవసరాలను తీర్చుకోడానికి వీలుంటుందని చెప్పి, ప్రతినిధుల అభ్యర్థన మేరకు జి.ఓ.లో సూచన చేయడం జరిగింది. ఆ మాదిరిగా

ఎక్కువగా మినరల్స్ వున్న ప్రాంతములో ఖర్చు చేస్తూ, మిగతా ప్రాంతాలలో అవసరాలను బట్టి కూడా ఖర్చు చేయడం జరుగుచున్నది.

శ్రీ ఎం. బాగారెడ్డి :— మినరల్ సెస్సు లోకల్ బాడీసుకు చాలా ముఖ్యమైన సోర్స్. ముఖ్యంగా కోల్ సెస్సు నుండి కొన్ని కోట్లు వస్తుంది. మంత్రి గారి దగ్గర సమాధానము లేదు కోల్ సెస్సు ఎంత వసూలయింది? రెగ్యులర్‌గా వసూలు, పేమెంట్ అవుతున్నదా? రెండవది, సిమెంటు, కోల్ కాకుండా, వేరే మినరల్స్ నుండి వచ్చే సెస్సును లోకల్ బాడీసుకు ఎలాట్ చేయవలసిన అవసరం వుంది. మెదక్‌లో ఫెర్రో ఎలాయీస్ ఫ్యాక్టరీకి వచ్చే లక్షల టన్నుల 'సిలికా స్టోన్'గుట్టలను గుట్టలను తవ్వుతూ, గుట్టలు లేకుండా చేస్తున్నారు. దానిమీద ఎంత సెస్సు వస్తున్నదో చెప్పగలరా ?

శ్రీ కె. రామచంద్రరావు :— ప్రస్తుతం నా దగ్గర మొత్తం మినరల్ సెస్సు ఎంత వసూలు అయిందో ఆ వివరాలున్నాయి. మేజర్ మినరల్స్ మీద 83–84లో 247 లక్షలు, 84–85లో 286 లక్షలు, 85–86లో 321 లక్షలు, 86–87లో 324 లక్షల రూపాయలు వసూలయింది. మైనర్ మినరల్స్ మీద 83–84లో 18.39 లక్షలు, 84–85లో 21.17 లక్షలు, 85–86లో 21.90 లక్షలు, 86–87లో 32.56 లక్షలు ఈ మాదిరిగా మైనర్, మేజరు సెస్సు మీద 1983 నుండి 1987 వరకు 12 కోట్ల, 86 లక్షల రూపాయలు వసూలయింది. పంచాయితీలకు అడ్జెస్టుమెంటు కూడా జరిగింది. ముఖ్యంగా మెదక్ జిల్లాలో వున్న 'ఫెర్రో ఎలాయిస్' గురించి ప్రతిపక్షనాయకులు సూచించారు. ప్రత్యేకంగా దానికి సంబంధించి వివరాలు నా దగ్గర లేవు. తెలుసుకొని తెలియజేస్తాను.

శ్రీ సి.హెచ్. జయరాం బాబు (గుంటూరు-II) :—లైం స్టోన్ మీద గత సంవత్సరముగా ప్రభుత్వము, సెస్సును 800 రెట్లు పెంచిన మాట వాస్తవమా దానిమీద సిమెంటు ఫ్యాక్టరీల యాజమాన్యము కోర్టుకు వెళ్లి స్టే తెచ్చి, సెస్సును కట్టకుండా వున్న విషయం ప్రభుత్వానికి తెలుసా? దానిమీద తీసుకొన్న చర్య ఏమి ?

శ్రీ కె.రామచంద్ర రావు :—సెస్సును వేయడం గాని, పెంచడం గాని మైనింగు డిపోర్టుమెంటుకు సంబంధించింది. ఆ వివరాలు తెలుసుకొని, తెలియజేస్తాను.

శ్రీ పి. వెంకటపతి :— గుంటూరు జిల్లాలో పది వేలు మాత్రమే ఖర్చు చేసినట్లు, మంత్రిగారు చాలా మెల్లగా కొద్ది స్వరముతో చెప్పారు. పది వేలు రూపాయలు మాత్రమే వసూలు అవడానికి కారణం ఏమి? గుంటూర్లు జిల్లాలో సిమెంటు ఫ్యాక్టరీలు ఎక్కువగా వున్నాయి. మైనింగ్ సెస్సు ఎక్కువగా వసూలు కావలెను. గత మూడు నాలుగు సంవత్సరాలుగా వరుసగా మైనింగ్ సెస్సు వసూలు తగ్గుతూ వచ్చిందా? ఎక్కువ అవుతూ వచ్చిందా? తగ్గుతూ వస్తే కారణ మేమి? దొంగతనంగా సెస్సును ఎగగొట్టడానికి మైనింగ్ డిపార్టుమెంటు దోహదపడుతున్నదా?

మిస్టర్ స్పీకర్ :—వున్న యిబ్బంది ఏమిటంటే, ఇది మంత్రులకు సంబంధించింది. ఒకటి పంచాయితీ రాజ్ కు, రెండవది మైనింగుకు సంబంధించింది. పంచాయితీ రాజ్ మినిష్టర్. . . . . .

శ్రీ పి. వేంకటపతి :—అందువల్లనే, సమాధానము అడిగినపుడు నాకు సంబంధము లేదని ఒకరంటే, నాకు సంబంధము లేదని మరొక మంత్రి గారు అనటానికి వీలుంది, ఇటువంటి యిబ్బంది కలుగకుండా, మొదటనే చూడటానికి తమరి బాధ్యత కూడా వుంది.

మిస్టర్ స్పీకర్ :—అయితే రెండు డిపార్టుమెంటులను విభజించవలసి వుంటుంది. ఫ్యూచర్ లో ఆలోచన చేద్దాము.

శ్రీ ఎస్. రాఘవ రెడ్డి :—వసూలు చేయడం పంచాయితీ రాజ్ డిపార్టుమెంటు తీసుకుంటే ఉపయోగకరంగా వుంటుంది.

శ్రీ పి. వెంకటపతి :—ఇతర సంస్థల ఆదాయం తగ్గుతున్నది.

శ్రీ కె. రామచంద్ర రావు :—గుంటూరు జిల్లాకు సంబంధించి మేజర్ మినరల్ సెస్సు వసూలు వివరాలు నా దగ్గరున్నాయి. 1983-84లో 17.50 లక్షలు, 84-85లో 24.54 లక్షలు, 85-86లో 26.02 లక్షలు ఈమాదిరిగా ప్రతి సంవత్సరము పెరుగుతూ వస్తున్నది. మొత్తం 86-87లో 23.09 లక్షలు వసూలు అయింది. దీనిలోనుండి వివిధ పనుల క్రింద ఖర్చు చేస్తున్నారు. ఆ పది లక్షల రూపాయలు, ఆ సిమెంటు ఫ్యాక్టరీ వున్న ప్రాంతములోనే ఖర్చు చేస్తున్నారు. ఆ వివరం మాత్రం వుంది. మిగతా రోడ్లకు కూడా ఖర్చు చేశారు. పూర్తి వివరాలు గౌరవ సభ్యులు కావాలంటే యివ్వడానికి నాకేమి అభ్యంతరం లేదు.

## Tissue Culture Plants

5—

*6969-Q.-Sri K. Prabhakara Rao :— Will the Minister for Agriculture and Animal Husbandry be pleased to state :

(a) whether there is any proposal to start Tissue culture plants by Horticulture Department ;

(b) if so, the names of that plants ; and

(c) the infrastructure facilities provided and the funds allotted for the same ?

వ్యవసాయ శాఖా మంత్రి, (శ్రీ వసంత నాగేశ్వరరావు) (ఎ) లేదండి.

(బి) ఉత్పన్నం కాదు.

శ్రీ కుడుపూడి ప్రభాకరరావు :—అధ్యక్షా, కొత్త మంత్రిగారు ఈ పోర్టుఫోలియో తీసుకోవడంతోటే లేదు, ఉత్పన్నం కాదు అని చెప్పడం చాల విచారకరం. ఆయన రైతు శ్రేయోభిలాషి అయి ఉండి ఇట్లా సమాధానం చెప్పడం బాగాలేదు. అగ్రికల్చర్ యూనివర్సిటీ వారు ఈ టిష్యూ కల్చర్ డెవలప్ చేయడానికి ప్రయత్నం చేసినట్లు తెలుస్తున్నది. ఆ విధంగా ఏమైనా ప్రయత్నం చేయడం జరిగిందా? బయో టెక్నాలాజికల్ డిపార్టుమెంటు, గవర్నమెంట్ ఆఫ్ ఇండియా వారిని ఏమైనా గ్రాంటు అడగడం జరిగిందా? ఈ టిష్యూ కల్చర్ ప్రపంచంలో ఏయే ప్లాంట్సు పైన డెవలప్ చేయడం జరిగింది? ఈ టిష్యూ కల్చర్ వల్ల ఏయే లాభాలు కర్షకులకు జరుగుతాయి? 9-10 a. m

శ్రీ వసంత నాగేశ్వరరావు:—హార్టికల్చర్ వారు టిష్యూ కల్చరు మొక్కల ఉత్పత్తిని ప్రారంభించే ప్రతిపాదన ఏదైనా ఉందా అంటే లేదు అన్నానుగాని అగ్రికల్చర్ యూనివర్సిటీలో ప్రయోగము జరగడంలేదు అన్నదానికి లేదు అని అనలేదు. ఆంధ్రప్రదేశ్ అగ్రికల్చరల్ యూనివర్సిటీలోనూ ఉస్మానియా యూనివర్సిటీ బనిటిక్సు విభాగంలో పది సంవత్సరాలనుంచి పరిశోధన జరుగుతూ ఉంది. రోజన్ ద్వారా ఈ టిష్యూ కల్చరును డెవలప్ చేయడానికి ప్రయత్నం జరుగుతూ ఉన్నది. మంచి ఫలితాలు కనిపిస్తున్నవి. ఇంకా రిజల్ట్సు బయటికి రాలేదు. ఈ టిష్యూ కల్చర్ వల్ల చాల ఉపయోగము ఉంటుంది. బయో టెక్నలోజికల్ డిపార్టుమెంటుని 20 లక్షల రూపాయలు దీనికోసం కేటాయించవలసిందిగాను నేషనల్ అగ్రికల్చరల్ రిసెర్చి ప్రోగ్రామ్ వారిని కూడా 14 లక్షల రూపాయలు కేటాయించమని అడగడం జరిగింది. దీనిని కేరళలో కోకోనట్ బొప్పాయిలమీద డెవలప్ చేస్తున్నారు. సింగపూర్, మలేషియాలలో కూడా ఈ టిష్యూ కల్చర్ డెవలప్ చేస్తున్నారు. ప్రస్తుతం మన అగ్రికల్చర్ యూనివర్సిటీ రోజన్ మీద డెవలప్ చేస్తున్నారు. సత్ఫలితాలు వస్తున్నాయి. హార్టికల్చర్ డిపార్టుమెంటు చేస్తున్నదా అంటే లేదు అన్నాను.

మిష్టర్ స్పీకర్ :—ఇంత ఇంపార్టెంటు విషయంలో లేదు అంటే ఎట్లా?

శ్రీ వసంత నాగేశ్వరరావు :—నేను సమాధానం చెప్పకుండా తప్పించుకునే ప్రయత్నం అగ్రికల్చర్‌లో చేయనక్కరలేదు. హార్టికల్చర్‌లో ఉందా అంటే లేదు అన్నాను.

మిష్టర్ స్పీకర్ :—ఇది చాల ఇంపార్టెంటు ఇష్యూ. చాల ప్రపోజల్సు ఉన్నాయి మేము ఆలోచిస్తున్నాము అని చెప్పండి.

శ్రీ వసంత నాగేశ్వరరావు :—పరిశోధనలు జరుగుతున్నాయి. ఇంకా లాబ్ స్టేజిలోనే ఉంది. బయటికి రాలేదు. బయో టెక్నలోజికల్ డిపార్టుమెంటు వారిని ఆర్థిక సహాయం చేయమని అడగడం జరిగింది. పరిశోధనలు పూర్తి అయిన తరువాత మా ప్రతిపాదనలు తమ ద్వారానే చెబుతాను.

మిష్టర్ స్పీకర్ :—దీనిని గురించి నిన్ననే టి.వి.లో కూడా వచ్చింది.

శ్రీ ఎం. బాగారెడ్డి :— ఈ టిష్యూ కల్చర్ విషయంలో ఆల్ ఇండియా లెవెల్‌లో రిసెర్చిలు జరుగుతున్నాయి. స్పీకర్‌గారు కూడా ఈ సబ్జెక్టుపైన ఇంటరెస్టుతో ఇప్పుడే చెప్పారు. అక్కడ బెంగాల్ గ్రామ్ మీద, షుగర్ కేన్ మీద ఆయిల్ సీడుకి సంబంధించిన వాటి మీద వారు రిసెర్చి జరుపుతున్నారు. వీరు పువ్వుల మీద చేస్తున్నారు. ఇక్కడ మళ్ళీ రీసెర్చి చేయడం పెట్టుకోకుండా ఆ రిజల్ట్సు చూసి అక్కడ వచ్చినటువంటి ఫలితాలను తీసుకుని ఎడాప్టు చేయడం బాగుంటుంది కదా. మళ్ళీ ఇక్కడ రిసెర్చి ఎందుకు? ఆ రిజల్ట్సును తీసుకునేందుకు తొందరగా ప్రయత్నం చేస్తారా?

శ్రీ వసంత నాగేశ్వరరావు :— మన దేశంలో కోకోనట్, బొప్పాయి, బనానా అన్నిటిమీద టిష్యూ కల్చర్ డెవలప్ చేస్తున్నారు.

మిష్టర్ స్పీకర్ :— పూనాలో ఒకటి ఉంది. వారు షుగర్ కేన్ మీద టిష్యూ కల్చర్ డెవలప్ చేస్తున్నారు. అక్కడ పెద్ద ఎత్తున రిసెర్చి జరుగుతున్నది.

శ్రీ వసంత నాగేశ్వరరావు :— అట్లాంటివి ఏమైనా ఉంటే సమాచారం తెప్పించుకుని చెబుతాను.

శ్రీ ఎం. బాగారెడ్డి :— వసంత నాగేశ్వరరావుగారు అగ్రికల్చర్ ఫేమిలీ నుంచి వచ్చారు. ఆయన రైతు. వారు ఇటువంటివి శ్రద్ధ చూపుతారనుకున్నాను. వారికి తెలియకపోవడం విచారకరం. అగ్రతులవారు వెళ్ళి చూశారు. ఉన్నారు.

శ్రీ వసంత నాగేశ్వరరావు :— నేను రైతునే. గౌరవ ప్రతిపక్షనాయకుల నమ్మకాన్ని నేను వమ్ము చేయను. వారిని నిరాశ పరచను. వారు ఇచ్చిన సూచనలను పరిశీలిస్తాను.

మిష్టర్ స్పీకర్ :— ఇదివరకు మీ స్వంత వ్యవసాయాన్ని గురించి ఆలోచించారు. ఇప్పుడు అందరి వ్యవసాయాన్ని గురించి ఆలోచించండి.

శ్రీ వసంత నాగేశ్వరరావు :— అగ్రికల్చర్ నా కల్చరు.

### Fire Stations at Mandal Headquarters

6—

*7136–Q.–Sarvasri K. Yerran Naidu (Harischandrapuram) G. S. S. Shivaji (Sompet) and S. V. China Appala Naidu (Bobbili):— Will the Minister for Home be pleased to state:

(a) whether there is any proposal to open fire stations at each Mandal Headquarters; and

(b) if so, the particulars thereof ?

హోంశాఖామంత్రి (శ్రీ కె. శివప్రసాదరావు) :— (ఎ) లేదండి.

(బి) ఉత్పన్నం కాదు.

శ్రీ కె. ఎర్రెన్నాయుడు :—మండలాల ఫార్మేషన్ జరిగేప్పుడు ప్రతి మండల కేంద్రంలో ఒక అగ్నిమాపక కేంద్రం పెడతాము అని ప్రకటించిన మాట వాస్తవమేనా ? ఎప్పటిలోగా అట్లా పెట్టడానికి ప్రయత్నం చేస్తారు ? ఫుల్‌ఫిల్ చేయవలసిన కండిషన్సు దానికి ఏమైనా ఉన్నాయా ?

డాక్టర్ కె. శివప్రసాదరావు :—ప్రతి మండలంలోనూ యీ ఫైర్ స్టేషన్స్ ఓపెన్ చేయాలన్నది నిజమైనా యిపుడు ప్రభుత్వానికి ఉన్న వనరులనుబట్టి వాస్తవప్రకారంగా ఎక్కడ ప్రాముఖ్యమో అక్కడ ఏర్పాటు చేస్తాము. అంతే కాని మొత్తం మండల కేంద్రాలలో యీ ఫైర్ స్టేషన్స్ ఏర్పాటు చేయడానికి ప్రభుత్వానికి వనరులు సరిపోవు. 20 a

శ్రీ డి. శ్రీపాదరావు :—పోయినసారి ఎసంబ్లీలో హోమ్‌శాఖా మంత్రిగా ఉన్న వసంత నాగేశ్వరరావుగారు కరీంనగర్ జిల్లా మంథెనలో ఫైర్ స్టేషన్‌ను ఏర్పాటు చేస్తామన్నారు. అది ఏమైనా యీ బడ్జటు ప్రొపోజల్సులో పెట్టి పని ప్రారంభం చేస్తారా ? అక్కడ ఫైర్ స్టేషన్‌ను ఎప్పటికి ఏర్పాటు చేస్తారు ?

డాక్టర్ కె. శివప్రసాదరావు :—అది పరిశీలన చేస్తాము.

శ్రీ జి. శ్యామసుందర శివాజీ :—ప్రతి సంవత్సరం రాష్ట్రంలో కొత్తగా ఎన్ని అగ్నిమాపక కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నారు ? ఈ సంవత్సరం ఎన్ని కేంద్రాలు ఏర్పాటు చేస్తారు ? తరచుగా అగ్ని ప్రమాదాలు జరిగే ప్రాంతాలను గుర్తించి అక్కడ ముందుగా అగ్నిమాపక కేంద్రాలు ఏర్పాటు చేస్తారా ?

డాక్టర్ కె. శివప్రసాదరావు :—గత సంవత్సరం రాష్ట్రంలో 17 అగ్నిమాపక కేంద్రాలు ఏర్పాటు చేసాము. ఈ సంవత్సరం కూడా అదనంగా 15 కేంద్రాలు చేయడానికి ప్రపోజల్స్ పంపించబడ్డాయి. ఆయా ప్రాంతాల అవసరాలనుబట్టి యీ అగ్నిమాపక కేంద్రాలు ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉన్నదని మనవి చేస్తున్నాను.

శ్రీ పి. జనార్ధనరెడ్డి (ఖైరతాబాద్) :—అధ్యక్షా, దేశవరం గ్రామంలో అగ్నిప్రమాదం జరిగి చాలా యిళ్ళు కాలిపోయాయి. అక్కడ ఏమైనా అగ్నిమాపక కేంద్రం పెట్టడానికి ప్రతిపాదన ఉందా ? తరువాత సిటీలో పెద్ద పెద్ద కాంప్లెక్స్‌లు కట్టబడుతున్నాయి. వాటిలో అగ్ని ప్రమాదాలు జరిగితే ఆదుకోవడానికి చర్యలు తీసుకుంటున్నారా ?

డా. కె. శివప్రసాదరావు :—అక్కడ ఫైర్ స్టేషన్ లేదు.

Mr. Speaker:—Question No. (7050)....

Sri Kudupudi Prabhakara Rao:—Can the Secretary disallow a question which is included in the Question List ?

Mr. Speaker:—According to Clause 113 (A) of the Directions by the Speaker, Lok Sabha and also according to Shekdar, "If a Member Subsequently giving notice in respect of a matter under rules is appointed as Minister, the notice shall be treated as lapsed

from such an appointment.". After printing the question list, the member became Minister. If you want any further ruling on this, even Shekdar also said that 'if a member subsequently is appointed Minister, the notice given by him shall be treated as lapsed." It automatically lapses.

## Encroachment of Grave Yards

8—

*7050-Q.—Sri Bashiruddin Babu Khan (Bodhan) :—Will the Minister for Sugar & Wakfs be pleased to state :

(a) whether it is a fact that most of the grave yards in Andhra Pradesh and especially in twin cities under Wakf Board have been encroached by land grabbers;

(b) if so, the steps taken by the Wakf Board to evict the encroachers;

(c) whether the Government consider to suitably amend the Wakf Act to enable the Wakf Board to protect its properties ; and

(d) if so, the details thereof ?

చెక్కెర, వక్ఫ్ శాఖామంత్రి (శ్రీ ఎస్. ఫరూఖ్) — (ఎ) అవునండి.

(బి) అక్రమ స్వాధీనంలో వున్న స్మశాన వాటిక స్థలాలను తిరిగి స్వాధీన పరుచుకోవడానికి వక్ఫుబోర్డు 1954, వక్ఫు చట్టంలోని 36—ఎ 36—బి విభాగాల ద్వారా అవసరమైన చర్యలు తీసుకొంటున్నది.

(సి) అవునండి.

(డి) ఈ విషయాన్ని గురించి ప్రభుత్వం చురుగ్గా పరిశీలిస్తుంది.

Sri Basheeruddin Baboo Khan:—It is common knowledge, most of the Wakf lands have been occupied in the State and particularly in the Twin Cities Some of the grave yards in the Twin Cities have been converted into Housing Colonies. Some of them appear in the names of Owaisi Nagar and Aman Nagar etc. Some of the Wakf lands are also under the occupation of the Government departments. Whether survey has been made and whether request has been made to various Government Departments to release the wakf lands voluntarily. There has been a survey of Wakf Properties by the Wakf Commissioner who has published a report. When the Government is going to publish it-evict Wakf properties so that they come under the purview of the Wakf Board or they are hundred per cent identified. Whether the Government is going to use the Land Grab Act to evict encroachers from Wakf Properties?

శ్రీ ఎన్. ఫరూఖ్:— అధ్యక్షా, యిపుడు బాబూఖాన్‌గారు తెలియజేసినట్లు వక్ఫ్ బోర్డుకు సంబంధించిన భూములు అన్యాక్రాంతం అయినవి స్వాధీనం పరుచుకున్నాము. ఇంకా అన్యాక్రాంతం అయిన వాటిని స్వాధీన పరుచుకోవడానికి గాను సర్వే రిపోర్టు ఒకటి తయారు చేయడం జరిగింది. దానిని ప్రింట్ చేయించడానికి ముఖ్యమంత్రిగారు ప్రభుత్వం నుంచి 25 లక్షల రూపాయలు అప్పుగా యివ్వడానికి అంగీకరించారు.

శ్రీ మహమ్మద్ జానీ(గుంటూరు-I):— రాష్ట్రంలో ఎన్ని వక్ఫ్ బోర్డు ప్రోపరిటీలు అన్యాక్రాంతం అయినాయి. అసలు రాష్ట్రంలో వక్ఫ్ బోర్డుకు ఎంత మొత్తం ఆస్తులు ఉన్నాయి అనే వివరాలు సభకు అందజేస్తారా ?

మిస్టర్ స్పీకర్:— ఆ వివరాలు అన్నీ వక్ఫ్ బోర్డునుంచి సభ్యులు తెప్పించుకోవచ్చును.

శ్రీ ఎన్. ఫరూఖ్:— ఇప్పుడు యీ అన్యాక్రాంతం అయిన భూములను స్వాధీన పరచుకోవడానికి ప్రభుత్వానికి స్టాట్యుటరీ పవర్సు లేవు. దీనికి ఒక బోర్డు ఉంది. దానిమీద ప్రభుత్వం ఆధారపడి ఉంది. ఆ వక్ఫ్‌బోర్డుకు సంబంధించిన బోర్డు మీటింగు యీ నెల 15వ తేదీన జరుగుతుంది. లా డిపార్టుమెంటుద్వారా ప్రభుత్వం యీ విషయంలో సక్రమమైన చర్యలు తీసుకుంటుంది.

شری محمد امان اللہ خان :- جناب اسپیکر صاحب ابھی بشیرالدین بابوخان صاحب نے وقف بورڈ کے تعلق سے کہتے ہوئے اویسی نگر اور امان نگر کا نام لیا۔ میں سمجھتاھوں کہ تلگو دیشم سرکار انھیں منسٹر نہ بنانے کی وجہ سے وہ یہ سمجھ رہے ہیں کہ اگر مجلس اتحادالمسلمین کے خلاف زیادہ سے زیادہ کہنے پر شاید وہ این ٹی راما راؤ صاحب کے قریب ہوجائینگے اور منسٹری مل جائیگی - اس بنیاد پر انھوں نے امان نگر اور اویسی نگر کا نام لیا ھے - یہ زمین وقف بورڈ کی زمین نہیں ھے - میں چیلنج کے ساتھ یہ کہتا ھوں کہ یہ زمین وقف بورڈ کی نہیں ھے - اگر ھے تو ثبوت پیش کریں میں اسمبلی کی رکنیت سے مستعفی ھو جاؤنگا - بشیرالدین صاحب کو پرانے شہر کی دم بھی نہیں معلوم - منسٹری میں آنے کیلئے تلگو دیشم کو کروڑھا روپیوں کی جائداد دیرھے ھیں - اگر واقعی انھیں مسلمانوں کی جائدادوں سے ھمدردی رکھتے ھیں تو چاھیئے کو دیشم حکومت سے اسعفی دے دیں -

مسٹر اسپیکر :- وہ جو کچھ اپنے سوال میں کہے ھیں -

شری محمد امان اللہ خان :- امان نگر وقف بورڈ کی پراپرٹی نہیں ھے آپ کی نچلی سطح کی سیاست کے ذریعہ مجلس اتحادالمسلمین کو بدنام کرنا چاہ رھے ھیں -

مسٹر اسپیکر :- وقف بورڈ کی جو پراپرٹی ھے اسکے تحفظ کیلئے کہے ھیں -

شری امان اللہ خان :۔ اویسی نگر اور امان نگر کا جو ذکر کیا ہے اس کا یہ مطلب ہے کہ مجلس اتحادالمسلمین کے خلاف بولنے سے این ٹی راما راؤ صاحب انھیں جلد سے جلد منسٹر بنا دینگے ۔ میرا یہ چیالنج ہے کہ امان نگر اور اویسی وقف بورڈ کی پراپرٹی نہیں ہے ۔

شری ایم باگا ریڈی :۔ جناب اسپیکر صاحب ۔ میں آپ کی اجزت سے اردو میں کہنا چاھتا ھوں ۔ یہ ایک سانحہ عظیم ہے کہ وقف پراپرٹی کا استحصال ھوا ہے ۔ یہ ایک نا قابل تردیذ حقیقت ہے ۔ وقف پراپرٹی کی حفاظت کی ذمہ داری کس پر عائد ھوتی ہے ۔ اپوزیشن ممبروں پر نہیں بلکہ حکومت پر اسکی ذمہ داری عائد ھوتی ہے ۔ اگر حکومت وقف پراپرٹی کی حفاظت نہ کرے تو یہ اسکی نا اہلی اور کمزوری ھوگی ۔ یہ حکومت کی ذمہ داری ہے کہ اس پراپرٹی کی حفاظت کرے ۔

مسٹر اسپیکر :۔ حکومت کی طرف سے نہیں ھوا ہے ۔

شری ا یم باگا ریڈی :۔ حکومت کیا کر رھی ہے جب برسراقتدار حکومت کے ایک ممبر نے یہ الزامات لگائے ھیں کہ امان نگر اور نگر وقف پراپرٹی ہے تو اس تعلق سے حکومت کیا کر رھی ہے ۔

مسٹر اسپیکر :۔ منسٹر صاحب نے کہا کہ ان سب جائدادوں کا سروے کیا جا رہا ہے ۔

9-30 a. m. రెవెన్యూశాఖమంత్రి(శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసులు రెడ్డి):— అధ్యక్షా, వక్ఫ్ బోర్డుకు సంబంధించిన ఆస్తులకు సంబంధించిన దురాక్రమణల విషయంలో, అవి ప్రొవిజన్స్ ఆఫ్ ల్యాండ్ గ్రాబింగ్ యాక్టుకు అన్వయించేటట్లయితే స్పెషల్ కోర్టుకు రిఫర్ చేయడానికి సిద్ధంగా వున్నాము. ప్రొవిజన్స్ ఆఫ్ ల్యాండ్ గ్రాబింగ్ యాక్టుకు సంబంధించినవి కాకపోతే ఇతర చట్టాల ప్రకారం అయినా చర్య తీసుకోడానికి సిద్ధంగా వున్నాము. నేను మనవి చేస్తున్నది ఏమంటే ఈ ప్రభుత్వం వచ్చాక వక్ఫ్ బోర్డు ఆస్తుల దురాక్రమణ తగ్గి పోయింది. కాంగ్రెస్ పరిపాలనలో దురాక్రమణ ఎక్కువగా వుంది.

(ఇంటరప్షన్స్)

నేను ఒక ఉదాహరణ మనవి చేస్తాను. మా గ్రాండ్ ఫాదర్ నెల్లూరు జిల్లా లోని ఒక మాస్క్‌కు వంద ఎకరాలకు పైన భూమిని (దర్గాకు) విరాళం యిస్తే దాన్ని దురాక్రమణ చేసింది కాంగ్రెస్ ప్రభుత్వ హయంలోనే, ఈ ప్రభుత్వం వెంటనే యాక్షన్ తీసుకుంటుంది తప్పకుండా యాక్షన్ తీసుకుంటాము.

శ్రీ మహమ్మద్ అమానుల్లాఖాన్:— అధ్యక్షా, అప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వంలో కూడా ఆయన మినిస్టర్ గా వున్నారు.

శ్రీ వి. రాంభూపాల్ చౌదరి:— అధ్యక్షా, ఇదే ప్రభుత్వంలో వున్న మంత్రులు దురాక్రమణ చేసిన సందర్భాలు వున్నాయి. ఎంక్వయిరీ చేయడానికి ఈ ప్రభుత్వం సిద్ధమా ?

(షేమ్ షేమ్ అంటూ అపోజిషన్ వారి నుండి కేకలు)

శ్రీ యం. బాగారెడ్డి:— అధ్యక్షా, గౌరవసభ్యులు ఒక ఛార్జ్ పెట్టారు. ఈ మంత్రి వర్గంలో వున్న గౌరవ మంత్రులు వక్ఫ్ ప్రాపర్టీ కొన్నారు, ఆక్రమించారు అని ఆరోపణ, ఆ విషయంలో ఎంక్వయిరీ చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా వుందా ?

మిస్టర్ స్పీకర్:— నేను బాగారెడ్డి గారికి క్లారిఫై చేసి చెబుతున్నాను. కొనడం గానీ, దురాక్రమణ చేయడం గానీ, ఏది జరిగినప్పటికీ, ఎంక్వయిరీ చేయాలా, వద్దా అనేది ప్రశ్న. లీగల్ గా సేల్ చేసిన విషయం పట్టించుకోనవసరం లేదు. ఎన్ క్రోచ్ మెంట్స్ విషయం పట్టించుకోవాలి. ఎలిగేషన్ రెయిజ్ చేసే ముందు మీరు నోటీస్ యివ్వండి. ఫలానా మంత్రిగారు, లేదా సభ్యుడు దురాక్రమణ చేశారని మీరు నోటీస్ యివ్వండి.

శ్రీ నాయని నరసింహారెడ్డి (ముషీరాబాద్):— అధ్యక్షా, ఇక్కడ ప్రధానమైన సమస్య ఏమిటంటే హౌస్ లో వున్న సభ్యుని పైన ఆరోపణ వచ్చింది. 'అమానుల్లాఖాన్ నగర్, ఒవైసీ నగర్' అని క్లియర్ గా ఒక గౌరవసభ్యుడు, మరొక గౌరవసభ్యుని మీద పార్లమెంట్ సభ్యుని పైన ఆరోపణ చేశారు. దాని విషయమై యిక్కడ వున్న ప్రతిపక్ష సభ్యులు ఛాలెంజ్ చేశారు. ఆ ఛాలెంజ్ ను రూలింగ్ పార్టీ శాసనసభ్యుడు ఒప్పుకోనయినా ఒప్పుకోవాలి, లేదా ఆ యొక్క ఆరోపణను విత్ డ్రా చేసుకోవాలి. అంతలో శ్రీనివాసుల్ రెడ్డిగారు లేచి ప్రొవకేట్ చేశారు 'మా ప్రభుత్వంలో కాదు, కాంగ్రెస్ ప్రభుత్వంలో దురాక్రమణలు జరిగాయి' అంటూ. కాంగ్రెస్ (ఐ) తరపున రాంభూపాల్ చౌదరిగారు ఆరోపణ చేస్తూ 'ఇప్పుడు వున్న మినిష్టర్స్ వక్ఫ్ బోర్డు ప్రాపర్టీస్ ఆక్యుపై చేశారు' అని అన్నారు. ప్రభుత్వం ఎంక్వయిరీకి సిద్ధంగా వుంటుందా ? మీరు న్యాయం చేయాలని కోరుతున్నాను.

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి:— మంత్రిగారు ఎంత పెద్ద పదవిలో వున్నప్పటికీ, చట్టానికి అనుగుణంగా వుండవలసి వుంటుంది. స్పెసిఫిక్ గా ఎలిగేషన్ చేస్తే, వెంటనే ఎంక్వయిరీ చేసి యాక్షన్ తీసుకోవడం జరుగుతుంది. మంత్రే కావచ్చు, మహామంత్రే కావచ్చు, కానీ వారు వక్ఫ్ బోర్డు ప్రాపర్టీ కొనడానికి వీలు లేదు. స్పెసిఫిక్ యిన్ స్టెన్సెస్ వుంటే ఇవ్వండి, ఎంక్వయిరీకి ఆర్డర్ చేయడం జరుగుతుంది.

(ఇంటరప్షన్స్)

అధ్యక్షా, మీరు ప్రయర్ పర్మిషన్ ఇస్తేనే ఆరోపణ చేయాలి. లేక కాగితం మీద ఇవ్వండి ? మేము ఎంక్వయిరీ చేసాము.

Mr. Speaker:—If you want to make an allegation against a Member or against a Minister, you please give notice and that will be looked into immediately . . . . . .

శ్రీ మహమ్మద్ అమానుల్లాఖాన్:— అధ్యక్షా, వారు కూడా ఆరోపణ చేశారు, వారు నోటీసు ఇచ్చారా ?

(ఇంటరప్షన్స్)

డా. వై. ఎస్. రాజశేఖరరెడ్డి (పులివెందుల):—అధ్యక్షా ఈ హౌసులో రెండు రకాల రూల్స్ ఉన్నాయా ?

Mr. Speaker:—Mr. Rajasekhara Reddy, you said about double standards. I will not be there if there are double standards on the same day. . . . . . నేను చెప్పేదేమంటే— మీరు డెఫినైట్ ఎలిగేషన్స్ చేస్తే యు సేమ్ డెం అండ్ గివ్ ఎ నోటీస్ ?

శ్రీ వి. రాంభూపాల్ చౌదరి (కర్నూలు):—అధ్యక్షా, ఇరిగేషన్ మినిస్టరుగారైన శ్రీ కె. ఇ. కృష్ణమూర్తిగారు అక్కడున్నటువంటి లాండును కొనడము జరిగింది. హి పర్చేజ్డు ది లాండు ఎగనిస్టు ది విషెస్ ఆఫ్ ది వక్ఫ్ ఆఫ్ కర్నూలు.

Mr. Speaker:—All right. You have named it . . . . a Minister's name——Sri K. E. Krishnamurthi has purchased میں یہاں پر موجود ہوں మీరు ఎప్పుడు అయితే స్పెసిఫిక్ ఎలిగేషన్స్ చేశారో, నేమ్స్ చెప్పారో, వారికి కూడా చెప్పడానికి అవకాశం ఇవ్వాలి. దయచేసి మీరు వాటిని రైటింగులో ఇస్తే అతను దానికి జవాబు ఇవ్వగలరు.

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసులురెడ్డి:—అధ్యక్షా, సభలో ఏదైనా డాక్యుమెంటరీ ఎవిడెన్సు ప్రొడ్యూసు చేయవలసి ఉంటుంది వేగ్ ఎలిగేషన్స్ ఒక కేబినెట్ మినిస్టరుపై చేయడం......

(ఇంటరప్షన్స్)

ఎవిడెన్స్ ప్రొడ్యూస్ చేయండి? మేము చర్య తీసుకుంటాము.

(ఇంటరప్షన్స్)

శ్రీ జి. బుచ్చయ్య చౌదరి (రాజమండ్రి) :—అధ్యక్షా, వక్ఫ్ భూముల దురాక్రమణ గురించి అడిగారు. భూ అక్రమణలు చేయకుంటే కోట్లాది రూపాయలు ఎలా గడించారో అసలు తెలియదు. గుంటూరులో 28 ఎకరాల భూమి ' శారా హిమామ్ పంజా ' వక్ఫ్ ఆస్తి ఉంది. దాన్ని కాలేజీకి ఇవ్వడం జరిగింది. దానిని అక్కడి శాసన సభ్యుడు శ్రీ మహ్మద్ జానీగారు అతని

ఆధ్వర్యంలో ప్లాట్లు చేసి అమ్ముకుంటున్న విషయం మీకు వచ్చిందా? దాని మీద ఏమి చర్యలు తీసుకుంటున్నారు?

(ఇంటరప్షన్స్)

శ్రీ ఎం. బాగారెడ్డి :—అధ్యక్షా, ఛాలెంజీలు, కౌంటర్ ఛాలెంజీలు వస్తున్నాయి కాబట్టి దీనిపై ఒక హౌసు కమిటీ వేసి ఎగ్జామిన్ చేస్తే బాగుంటుంది.

(ఇంటరప్షన్స్)

శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి (నీటిపారుదల శాఖ మంత్రి): —అధ్యక్షా, నాపై పర్సనల్ ఎలిగేషన్స్ వారు చేశారు. నేను మంత్రి అయిన తరువాత ఒక సెంటు భూమి కర్నూలులో తీసుకుంటే నేను శాసనసభ సభ్యత్వానికి, మంత్రి పదవికి కూడా రాజీనామా చేస్తాను. అదర్ వైజ్ Let him resign.

శ్రీ మహమ్మద్ జానీ :—అధ్యక్షా, గౌరవసభ్యులు శ్రీ బుచ్చయచౌదరిగారు నాపై ఎలిగేషన్స్ చేశారు. గుంటూరులో 'బారా హిమామ్ పంజా' 27 ఎకరాల వక్ఫ్ ఆస్తిని ప్రభుత్వం అనుమతితో సొసైటీకి ఇవ్వడం జరిగింది. నేను ఈ సభలో ఛాలెంజి చేస్తున్నాను. నాకు సొసైటీతోగాని, ఆ లాండుకు సంబంధించిగాని నాకు ఎలాంటి సంబంధం లేదు. పైపెచ్చు ముఖ్యమంత్రిగారికి ఉత్తరం వ్రాశాను. లోపాలు ఉన్నాయి, ఏదో జరుగుతుంది, మీరు దీన్ని పరిశీలించండని ముఖ్యమంత్రిగారికి ఉత్తరం ఇచ్చిన తరువాత, పర్సనల్ డిస్కషన్ చేసిన తరువాత దాని ఆపుదలకు ముఖ్యమంత్రిగారు ఉత్తర్వులు జారీ చేసిన విషయం గౌరవసభ్యులకు తెలియదు. ఆ తరువాత ఎందుకు రిజిస్ట్రేషన్ చేసి ఇచ్చారో వక్ఫ్ మంత్రిగారు సమాధానం ఇవ్వాలని కోరుతున్నాను.

శ్రీ ఎన్. ఫరూక్ (వక్ఫ్ శాఖ మంత్రి) :—ఇది ప్రస్తుతము కోర్టులో ఉంది. దాన్ని గురించి మాట్లాడడం సబ్ జుడిస్ అవుతుంది.

శ్రీ మహమ్మద్ జానీ :—ప్రూవ్ అయితే నా సభ్యత్వానికి రాజీనామా చేస్తాను. లేకపోతే బుచ్చయ్య చౌదరిగారు రాజీనామా చేస్తారా అనేది నా ఛాలెంజి.

## Purchase of Beedi Leaves

9—

*7271-V-Q.-Sarvasri Ch. Lingaiah, Mohd. Jani and B. Durga Rao (Burgumpahad) :—Will theMinister for Forests be pleased to state :

(a) whether Beedi leaves are purchased directly by Government or by any private agency in Girijan areas; and the rate at which they were purchased; and

(b) the procedure that is being followed in this regard ?

అటవీ శాఖ మంత్రి (శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు :—(ఎ) ప్రభుత్వం 1987 బీడి ఆకుల సీజనులో ప్రభుత్వం, గిరిజన ప్రాంతం నుండే కాకుండ, తెలంగాణా ప్రాంతంలోని 22 అటవీ డివిజనులలోని 369 యూనిట్లన్నింటిలోనూ, తునికి ఆకులను (బీడి ఆకులను) కొనడానికి వాటి వ్యాపారం చేయటానికి, తన ఏజంటుగా ఆంధ్రప్రదేశ్ అటవీ ఉత్పత్తుల అభివృద్ధి సంస్థను ఏర్పాటు చేసింది. ప్రయివేటు భూములలో బీడి ఆకులను పెంచేవారి నుండి కొనుగోలు చేయడానికి వారికి చెల్లించే రేట్లు ఈ క్రింది ప్రకారంగా వున్నాయి.

(1) 1 నుండి 17 నెంబరు యూనిట్లు (భద్రాచలం ఉత్తర దక్షిణ డివిజన్లు) ఒక ప్రమాణిక సంచికి రూ. 340 లేదా 100 ఆకుల కట్ట ఒకింటికి 34 పైసలు

(2) 18 నుండి 369 నెంబరు యూనిట్లు (మిగతా 20 డివిజన్లు) ఒక ప్రమాణిక సంచికి రూ. 290 లేదా 100 ఆకుల కట్ట ఒకింటికి 29 పైసలు.

(బి) ఏజెంటుగా పని చేస్తున్న ఆంధ్రప్రదేశ్ అటవీ అభివృద్ధి సంస్థ అటవీ శాఖ సిబ్బంది తోడ్పాటుతో 369 యూనిట్లన్నింటి నుండి బీడి ఆకులను సేకరించి, వాటి క్యూరింగు, స్టోరేజి, రవాణా అమ్మకం కార్యకలాపాలను నిర్వహిస్తుంది. భద్రాచలం డివిజనులో అటవీ భూముల నుండి సేకరించే బీడి ఆకుల ప్రామాణిక సంచికి రూ. 300/-లు, 100 ఆకులు గల కట్టకు 0.30 పైసల చొప్పున కొనుగోలు రేటును ప్రభుత్వం నిర్ణయించింది. కాగా ఇతర యూనిట్లు అన్నింటి నుండి సేకరించే బీడిఆకులకు ప్రామాణిక సంచి ఒక్కంటికి రూ. 250/- లేదా 100 ఆకుల కట్టకు రూ. 0.25 పైసల చొప్పున కొనుగోలు రేటును నిర్ణయించింది.

9.50 a. m. శ్రీ సి హెచ్. లింగయ్య:— బీడీ ఆకుల కొనుగోలు విధానం ఏ ఏ జిల్లాల లోని గిరిజన ప్రాంతాలలో ఇంప్లిమెంట్ చేశారు ? ప్రభుత్వం ప్రైవేట్ సంస్థ నుంచి తీసుకొన్నాక గిరిజనులకు తీరని అన్యాయం జరిగిందన్న విషయం ప్రభుత్వ దృష్టికి వచ్చిందా, లేదా ?

శ్రీ జి. ముద్దు కృష్ణమనాయుడు :— తెలంగాణా ప్రాంతంలోని అన్ని జిల్లాలలో ప్రభుత్వమే కొనుగోలుచేస్తోంది. ప్రస్తుతం రేట్లు పెంచడం జరిగింది, ఇంతకు ముందున్న రేట్లకంటే ఎక్కువ రేట్లు చెల్లించడం జరుగుతోంది. ఇంతకు ముందు స్టాండర్డ్ బ్యాగీకు 170 రూపాయలు, 150 రూపాయలు ఉంటే ఇప్పుడు 300 రూపాయలు, 250 రూపాయలు చేయడం జరిగింది. ప్రభుత్వ భూముల నుంచి కలెక్టు చేస్తున్న వాటికి ఈ విధంగా చేయడం జరుగుతోంది. అదేవిధంగా ప్రైవేటు భూములలో వారు పెంచుకొనేదానికి ఇంతకుముందు 208 రూపాయలు, 180 రూపాయలు ఉంటే ఇప్పుడు 340 రూపాయలు, 290 రూపాయలకు పెంచడం జరిగింది. గిరిజనులకు మంచి ఆర్థిక వరపతిని కల్పించాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రిగారు రేట్లు పెంచడం జరిగింది.

శ్రీ సి హెచ్. లింగయ్య:-ప్రభుత్వ విధానం అమలు జరగకుండా అరాచక శక్తులు గిరిజనులపై దౌర్జన్యంచేసి ఆపుచేసారు. దీనివల్ల గిరిజనులకే కాకుండా ప్రభుత్వానికి కూడా కొన్ని కోట్ల రూపాయలమేరకు నష్టం జరిగింది. దీనివల్ల ఎంత మేరకు నష్టం జరిగిందో అంచనా వేస్తారా ?

శ్రీ జి. ముద్దు కృష్ణమనాయుడు :— ఈ సంవత్సరం ప్రభుత్వ సంస్థల ద్వారా 2 లక్షల 43 వేల 631 స్టాండర్డ్ బ్యాగ్స్ కొనడం జరిగింది. కొందరు నక్సలైట్లు 50 కల్లాస్‌లో 1400 బ్యాగ్స్ కాల్చివేసారు. రెండు జీపులను, ఒక లారీని కూడా తగలబెట్టారు. ముఖ్యమంత్రిగారు, ప్రధాన కార్యదర్శిగారు కూడా సమావేశాలు ఏర్పాటుచేసి పోలీసు రక్షణ కల్పించాలని చెప్పడం జరిగింది. గిరిజనులను రానివ్వకుండా నక్సలైట్లు కొంతవరకు రెసిస్ట్‌చేసిన మాట వాస్తవమే, కాని అందుకు తగిన చర్యలు తీసుకొని వచ్చే సీజన్‌లో ఎక్కువ ఆకుల కలెక్షన్‌కు ప్రభుత్వం కృషిచేస్తోందని మనవిచేస్తున్నాను.

## Hydro-Electric Project at Srisailam

10—

*488Q.- Sarvasri B. Bal Reddy (Karwan) and A. Narendra (Himayatnagar):—Will the Minister for Power be pleased to state:

(a) whether it is a fact that an underground hydro-electric project is proposed to be established at Srisailam;

(b) whether the Project Report of the State Government has been completed for the establishment of the same; and

(c) if so, the period by which the project will be completed?

విద్యుచ్ఛక్తి శాఖా మంత్రి (శ్రీ ఎన్. రాజిరెడ్డి) :— (ఎ) అవునండి.

(బి) అవునండి.

(సి) ప్రాజెక్టును 1987–88లో చేపట్టాలని ప్రతిపాదించడమయింది. అది 5–6 సంవత్సరాలలో పూర్తి కాగలదని భావించబడుతున్నది.

శ్రీ బద్దం బాల్ రెడ్డి:— శ్రీశైలంలో భూగర్భ జల విద్యుత్ కేంద్రాన్ని నిర్మిస్తున్న విషయాన్ని తెలియజేసారు. దీనిని 1987–88లో చేపట్టడం జరుగుతుందని అన్నారు. ఈ ప్రాజెక్టును చేపడితే దీని ఉత్పాదక శక్తి ఎంత వుంటుంది ? ఇక మన రాష్ట్రంలో కొన్ని జల విద్యుత్ కేంద్రాలను ఏర్పాటు చేయబోతున్నారా? చేస్తే ఎక్కడెక్కడ ఏర్పాటు చేయబోతున్నారు ?

శ్రీ ఎన్. రాజిరెడ్డి:—ఈ ప్రాజెక్టువల్ల సంవత్సరానికి 990 మెగావాట్ల విద్యుచ్ఛక్తి ఉత్పత్తి అవుతుంది. ఈ ప్రాజెక్టుకు 1–1–1985 న సెంట్రల్ ఎలక్ట్రిసిటీ అథారిటీ, సెంట్రల్ వాటర్ కమిషన్‌నుంచి క్లియరెన్స్ వచ్చింది. ఇక ప్లానింగ్ కమిషన్‌నుంచి కూడా ఇన్ ప్రిన్సిపుల్ క్లియరెన్స్ కూడా వచ్చింది. ఇక 1987 మే నెలలో జపనీస్ టీము విజిట్ చేసి పరిశీలించడం జరిగింది. వాళ్ళ నుంచి రిపోర్టు రావలసివుంది. ఇక మిగతా భూగర్భ జల విద్యుత్ ప్రాజెక్టులు ఎక్కడెక్కడ చేపడుతున్నదీ ప్రస్తుతం నాదగ్గర వివరాలులేవు, తరువాత చెపుతాను.

## CONDOLENCE MOTIONS:

(1) re : Demise of Sri N. M. Nizamvali, former Member of Andhra Pradesh Legislative Assembly.

మిస్టర్ స్పీకర్ :—" ఆంధ్ర ప్రదేశ్ శాసన సభ మాజీ సభ్యుడు శ్రీ ఎన్. ఎం. నిజాంవలి మృతిపట్ల ఈ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తంచేస్తూ శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియ జేస్తున్నది."

శ్రీ నిజాంవలి, శ్రీ మర్రి చెన్నారెడ్డి మంత్రివర్గంలో అటవీ శాఖా మాత్యులుగా పని చేసారు. ఈయన కదిరి పురపాలక సంఘం అధ్యక్షులుగా ఉండి గుండె జబ్బుతో మరణించారు. ప్రజాసేవలో నిరంతర శ్రద్ధ చూపిన మంచి కార్యకర్త, సహృదయులు. వీరి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ రెండు నిముషాలు మౌనం పాటిద్దాం.

(The Members then stood in silence for two minutes)

(2) re : demise of Sri Janke Rami Reddy, former Member of Andhra Pradesh Legislative Assembly.

మిస్టర్ స్పీకర్ :—ఆంధ్రప్రదేశ్ శాసన సభ మాజీ సభ్యుడు శ్రీ జంకె రామిరెడ్డి మృతిపట్ల ఈ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నది.

శ్రీ జంకె రామిరెడ్డిగారు 1960 జూన్ నెలలో జరిగిన శాసన సభ ఉప ఎన్నికలో ఎన్నికై వచ్చారు. ఈయన రైతు కుటుంబానికి చెందినవారు. రైతాంగ పరిస్థితులను మెరుగుపరచడానికి ఎంతో కృషి చేసారు. వీరి ఆత్మకు శాంతి చేకూరాలని రెండు నిముషాలు మౌనం పాటిద్దాం.

(The Members then stood in silence for two minutes)

(3) re : The demise of Sri P. Parthasarathy, former Member of Andhra Pradesh Legislative Assembly.

మిస్టర్ స్పీకర్ :—"ఆంధ్ర ప్రదేశ్ శాసన సభ మాజీ సభ్యుడు శ్రీ పి. పార్థసారథి మృతిపట్ల ఈ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియ జేస్తున్నది."

శ్రీ పి. పార్థసారథిగారు కాకలు తీరిన రాజకీయ నాయకులు. ప్రజా సేవకు తమకు తాము అంకితం చేసుకొన్నారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ రెండు నిముషాలు మౌనం పాటిద్దాం.

(The Members then stood in silence for two minutes)

Papers Laid On The Table.

Mr. Speaker:—All the papers that are to be laid are deemed to have been laid on the Table.

The following papers were laid on the Table.

1. A. P. Mandala Praja Parishads, Zilla Praja Parishads and Zilla Abhivrudhi Sameeksha Mandals (Amendment) Ordinance, 1987 (Ordinance, No. 3 of 1987).

2. The Andhra Pradesh Co-operative Societies (Amendment) Ordinance, 1987 (Ordinance No. 4 of 1987).

3. The Andhra Pradesh (Co-operative Societies (Amendment) Amending Ordinance, 1987 (Ordinance No. 5 of 1987).

Papers Placed on the Table

Decisions of the Business Advisory Committee at its meeting held on 11th May, 1987.

The following decisions were taken by the Business Advisory Committee at its meeting held on 11th July, 1987 in regard to the Business to be transacted in the Assembly.

| | |
|---|---|
| 14-7-1987 (Tuesday) | First day of General Discussion on Budget for 1987-88. |
| 15-7-1987 (Wednesday) | Second day of General Discussion on Budget for 1987-88. |
| 16-7-1987 (Thursday) | Third day of General Discussion on Budget for 1987-88. |
| 17-7-1987 (Friday) | 1. Fourth day of General Discussion on Budget for 1987-88. 2. Private Members Business |
| 18-7-1987 (Saturday) | Fifth day of General Discussion on Budget for 1987-88. |
| 19-7-1987 (Sunday) | Holiday. |
| 20-7-1987 (Monday) | 1. Sixth and Last day of General Discussion on Budget for 1987-88. 2. Reply by the Minister for Finance. |
| 21-7-1987 (Tuesday) | XXIV - Social Welfare<br>XXV - Tribal Welfare |
| 22-7-1987 (Wednesday) | XXVI - Tribal Sub-plan<br>XXVII - Women and Child Welfare |
| 23-7-1987 (Thursday) | IX - Transport Department<br>XV - Public Works<br>XLIII - Minor Port Development<br>XLIV - Roads and Bridges |

## ANNOUNCEMENTS

re: Leader of Janatha Party Legislature Party.

Mr. Speaker:–I am to announce to the House that Sri C. Narsi Reddy is elected to be the Leader of the Janatha Party Legislature Party.

re : Arrest of Sri P. Janardhana Reddy, M.L.A.

Mr. Speaker:—I am to announce to the House that Sri P. Janardhana Reddy, M. L. A. was arrested at Sarovar Cross Roads on 9th July, 1987 at 11–00 a. m. and released.

re : Panel of Chairmen.

మిస్టర్ స్పీకర్ :—శాసన సభ అధ్యక్షత వహించుటకు ఈ క్రింది శాసన సభ్యులను అధ్యక్షులుగా నియమించుచున్నాను.

1. శ్రీ యం. రాజయ్య
2. శ్రీ పి. చంద్రశేఖర్
3. శ్రీమతి ఎ. భానుమతి
4. శ్రీమతి వై. సీతాదేవి
5. శ్రీ అజిమీర్ గోవింద నాయక్
6. శ్రీ మహమ్మద్ జానీ

ఈ సభను రేపు ఉదయం 8–30 గంటలకు వాయిదా వేస్తున్నాను.

10-00 a.m. (మంగళవారం, 14-7-1987 ఉదయం 8–30 గంటలకు సమావేశమగుటకు సభ వాయిదాపడింది).